**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శుక్రవారం20 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00


## రైతుల రక్తంలో పెస్టిసైడ్స్ విషం

### రక్తం, మూత్రంలో 28 రకాల పురుగు మందుల అవశేషాలు




పంట చేన్లలో ఏటా పెరుగుతున్న పెస్టిసైడ్స్ వినియోగం రైతుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పురుగు మందుల వాడకంతో రైతులు ఆస్తమాలాంటి శ్వాసకోస వ్యాధులతోపాటు స్కిన్ అలర్జీస్ మొదలుకొని అల్జీమర్స్, క్యాన్సర్? లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నట్టు నేషనల్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్), ఉస్మానియా బయోకెమిస్ట్రీ డిపార్ట్ మెంట్ సైంటిస్టుల రీసెర్చ్?లో తేలింది. ఈ అధ్యయాన్ని దిలేశ్వర్ కుమార్, సుకేశ్ నారాయణ్ సిన్హా, కస్తూరి వాసుదేవ్, రాజేశ్? కుమార్, గౌడ బాలాజీ, ముంగమూరి సతీశ్ కుమార్, వలిదండి వాగ్దేవి నిర్వహించగా, విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. రైతుల రక్తం, మూత్ర నమూనాల్లో పదుల సంఖ్యలో వ్యాధుల బారినపడే లక్షణాలు కనిపించినట్టు తేలింది. 'బయోమానిటరింగ్ ఆఫ్ పెస్టిసైడ్ ఎక్స్ పోజర్ అండ్ ఇట్స్ హెల్త్ ఇంప్లికేషన్స్ ఇన్ అగ్రికల్చరల్ ఏరియాస్ ఆఫ్ తెలంగాణ, ఇండియా:ఏ బ్రీఫ్ డేటా రిపోర్ట్' పేరిట రాసిన ఈ రీసెర్చ్ ఆర్టికల్ ను తాజాగా డచ్ అకాడమిక్ పబ్లిషింగ్ కంపెనీ 'ఎల్సెవియర్' అనే మ్యాగజైన్ పబ్లిష్ చేసింది.**3 జిల్లాలు.. 493 మంది రైతులు..**సైంటిస్టులు తమ అధ్యయనంలో భాగంగా రాష్ట్రంలోని వికారాబాద్, యాదాద్రి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన 493 మంది రైతుల బ్లడ్, యూరిన్ శాంపిళ్లను సేకరించి, పరీక్షించారు.వీరిలో పురుగు మందుల ప్రభావానికి లోనైన(వినియోగించే) సమూహానికి చెందిన 341 మంది రైతులు, పురుగు మందుల ప్రభావానికి లోనుకాని సమూహంలోని 152 మంది రైతులు ఉన్నారు. ఈ స్టడీ 2021– అక్టోబర్ నుంచి 2023 ఏప్రిల్ మధ్య కొనసాగింది. ఒక్కో జిల్లాలో 5 గ్రామాల చొప్పున ఎంపిక చేశారు. గతంలో కనీసం ఒక ఏడాదిపాటు పెస్టిసైడ్స్ పిచికారీ చేసిన వరి, పత్తి, ఇతర పంటలు పండించే రైతుల శాంపిళ్లను మాత్రమే తీసుకున్నారు. ఈ అధ్యయనంలో 18 ఏండ్ల నుంచి 70 ఏండ్ల వయస్సుగల రైతులు భాగస్వాములయ్యారు.**రక్తంలో 11 రకాల ప్రాణాంతక పెస్టిసైడ్స్...**అధ్యయనంలో పాల్గొన్న రైతుల బ్లడ్ శాంపిళ్లలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(డబ్ల్యూహెచ్ ఓ) మార్గదర్శకాల ప్రకారం అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించిన 11 రకాల పెస్టిసైడ్స్ తో సహా 28 రకాల వేర్వేరు పురుగు మందు అవశేషాలను గుర్తించారు. ప్రాణాంతకమైన అవశేషాల్లో కౌమఫాస్, ఫెనామీఫాస్, డిక్లోర్వోస్, మెతామిడోఫాస్, మోనోక్రోటోఫాస్, ట్రయజోఫాస్ ఉన్నాయి. అలాగే, పురుగు మందులు వినియోగించని, వాటి ప్రభావానికి లోనుకాని రైతుల బ్లడ్ శాంపిళ్లతో పోలిస్తే.. పురుగు మందులు పిచికారీ చేసే రైతుల బ్లడ్ శాంపిళ్లలో పెస్టిసైడ్స్?అవశేషాలను ఎక్కువగా కనుగొన్నారు. పురుగు మందులను పిచికారీ చేసినప్పుడు ఎదురయ్యే సమస్యలపై రైతులను ప్రశ్నించగా.. కొందరు సరిగ్గా ఊపిరి ఆడడం లేదని, చాతీలో నొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం, వాంతులు కావడం లాంటి లక్షణాలు ఉంటున్నాయని చెప్పగా.. మరికొందరు కంట్లో దురద, కోపం, కళ్లు మసకబారినట్లు కనిపించడం, తలనొప్పి, తల తిరగడం, నడుస్తుంటే బ్యాలెన్స్ తప్పడం, తిమ్మిరి, కండరాల బలహీనతలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వెల్లడించారు.**రాష్ట్రంలో మితిమీరిన పెస్టిసైడ్స్ వాడకం...**రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, ఇతర పంటలను చీడపీడలు ఎక్కువగా ఆశిస్తుండడంతో రైతులు పెస్టిసైడ్స్ ను అధికంగా వినియోగిస్తున్నారు. పంట దిగుబడిని, లాభాలను పెంచుకోవడానికి వాణిజ్య పంటలను సాగు చేస్తూ, వాటికి మితిమీరినస్థాయిలో పురుగుమందులను పిచికారీ చేస్తున్నారు. పెస్టిసైడ్స్?ను ఎక్కువ వాడడం వల్ల తలెత్తే నష్టాల గురించి, పిచికారీ సమయంలో సురక్షిత పద్ధతుల గురించి రైతులకు తగినంత అవగాహన లేకపోవడాన్ని ఈ అధ్యయనంలో గుర్తించారు. ఎలాంటి గ్లౌజ్ లు వాడకుండా నేరుగా చేతులతో పురుగు మందులను కలపడం, సురక్షితం కాని పద్ధతిలో నిల్వ చేయడం, ఎక్కడపడితే అక్కడ పెస్టిసైడ్స్ ను పారవేస్తున్నట్టు ఈ స్టడీలో తేలింది.రైతులు అనారోగ్యానికి గురికాకుండా వారికి మెరుగైన భద్రత, నియంత్రణ చర్యల అవసరాన్ని ఈ అధ్యయనం సూచించింది. పురుగు మందుల పిచికారీ సమయంలో చర్మం, ఊపిరితిత్తులు ప్రభావానికి లోనుకాకుండా ఉండేందుకు వ్యక్తిగత రక్షణ పరికరాలను ధరించాలని ఈ స్టడీ తెలిపింది. అలాగే, పెస్టిసైడ్స్ వినియోగాన్ని తగ్గించేందుకు బయో పెస్టిసైడ్స్, నాణ్యమైన విత్తనాలతోపాటు ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్ మెంట్ పద్ధతులను పాటించాలని పరిశోధన బృందం సూచించింది.

## మంచిర్యాల జిల్లాలో హైడ్రా తరహా కూల్చివేతలు




మంచిర్యాల జిల్లాలో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. మంచిర్యాల నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనంబర్ 42 లో ఆక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల బిల్డింగ్‌ను మున్సిపాలిటీ అధికారులు కూల్చివేశారు.సర్వే నంబర్ 40 డాక్యుమెంట్?లతో మున్సిపల్ పర్మిషన్ తీసుకొని సర్వే నంబర్ 42లో ఐదు అంతస్తుల మేర నిర్మాణం చేయడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. బిల్డింగ్ఓనర్ కు మున్సిపల్ అధికారులు 2022 నుంచి ఇప్పటివరకు నోటీసులు జారీ చేశారు. తాజాగా మరోసారి ముందస్తు నోటీసులు అందించారు. స్పందించకపోవడంతో రెవెన్యూ, పోలీసుల సమక్షంతో కూల్చివేతలను కొనసాగిస్తున్నారు. సామాన్లను సిబ్బందితో ఖాళీ చేయించి జేసీబీలతో కూల్చివేశారు. బీఆర్ఎస్ హయంలో రాజకీయ పలుకుడితో ఓనర్ అక్రమ బిల్డింగ్?నిర్మాణాన్ని కాపాడుకున్నారు.

## ఆర్టీసీ బస్ టైరు పగిలి

### నలుగురికి తీవ్ర గాయాలు



ఆర్టీసీ బస్ టైరు పగిలి నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులో బుధవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న టీస్ 02 యు ఏ 2602 ఆర్టీసీ బస్సు వెనుక టైర్లు రెండు బ్లాస్ట్ అయ్యాయి. దీంతో బస్సులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గోదావరిఖనికి చెందిన ఇద్దరు, అక్కనపేట మండలంలోని కుందన వాని పల్లి గ్రామానికి చెందిన మరో ఇద్దరికి గాయాలు కాగా హుస్నాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గాయాలైన ప్రయాణికులను మెరుగైన వైద్య కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శంషాబాద్ విమానాశ్రయం లో

# తీవ్ర విషాదం



రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.అస్వస్థతతో ఇద్దరు ప్రయాణికులు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే.. గురువారం మధ్యాహ్నం గోవా నుంచి వచ్చిన నితిన్ షా అనే వ్యక్తి, జెడ్డా నుంచి వచ్చిన షేక్ సకీనా అనే మహిళ ఎయిర్‌పోర్టులోకి ఎంటర్ అవగానే కుప్పకూలారు. గమనించిన ఎయిర్‌పోర్టు సిబ్బంది హుటాహుటిన వారిని అపోలోకి ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ ఇద్దరూ మృతిచెందారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## వరద బాధితులకు సింగరేణి ఉద్యోగుల విరాళం10.25 కోట్ల చెక్కు అందజేత




**మన వార్త ప్రతినిధి( సెప్టెంబర్ 19 )**సెప్టెంబరు 19:తెలంగాణ వరద బాధితుల కోసం సింగరేణి కాలరీస్ అధికారులు, ఉద్యోగులు తమ ఒకరోజు బేసిక్ జీతం 10.25 కోట్ల ను విరాళంగా ప్రకటించారు. ఈ చెక్కును గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి ఎనర్జీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, లక్ష్మీపతి గౌడ్ తదితరులు అందజేశారు.వరద తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఈ వితరణ ప్రకటించామని, గతంలో కూడా పలు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విరాళాలు అందజేశామని వారు పేర్కొన్నారు.సింగరేణి ఉద్యోగులు, అధికారులు తమ ఒకరోజు బేసిక్ వేతనాన్ని వరద బాధితుల కోసం విరాళంగా అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కె.రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి ఎం.సుభాని, జీఎం(పర్సనల్) కవితా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురిసే అవకాశం

### వాతావరణ శాఖ హెచ్చరికలు



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా ఇంకా అనేక ప్రాంతాలలో వర్షాలు కొనసాగుతున్నాయి. ఇటు తెలంగాణ రాష్ట్రంలోనూ అడపాదడపా కొన్ని ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నాయి.గత 20 రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలు దెబ్బకు తెలంగాణలో 29 జిల్లాలను వరద ప్రభావిత జిల్లాలుగా ప్రభుత్వం గుర్తించి వరద సహాయక చర్యలను చేపట్టింది. ఈ జిల్లాలలో భారీ వర్షాలు .. అలెర్ట్ ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, జనగామ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, ఆసిఫాబాద్ జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలతో పాటు పిడుగులు కూడా పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వర్షాలు పడే జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో ఎలెర్ట్ జారీ చేసింది.తెలంగాణాకు మళ్ళీ వాన గండం.తెలంగాణాలో మళ్ళీ వర్షాలు పడే అవకాశం లేకపోలేదని చర్చ జరుగుతుంది.ప్రస్తుతం వర్షాలకు కారణం ఇదే... బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం తెలంగాణ రాష్ట్రంలో పెద్దగా లేకపోయినప్పటికీ ఏపీ, యానం ప్రాంతంలో దిగువ ట్రోపో ఆవరణంలో చేసుకున్న మార్పులు, నైరుతి, వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. రెండురోజులుగా తెలంగాణలో చాలా ప్రాంతాల్లో భిన్న వాతావరణం..ఏది ఏమైనా మళ్లీ తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో వాతావరణంలో మార్పు కనిపిస్తుంది .అనేక ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు పెరిగి మళ్ళీ ఎండలు ప్రజలకు చెమటలు పట్టిస్తున్నాయి.

## ఘనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 19. (మన వార్త ప్రతినిధి ) :** మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదిక దగ్గర రాష్ట్ర ఎక్సైజ్ మరియు టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా ఎంపికైన వారికి కండువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎడిఎం బాలమణి, వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ చైర్మన్, వైస్ చైర్మన్ మర మరియు డైరెక్టర్లు చేత వరుసగా ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయగా, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, తదనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన నూతన చైర్మన్ వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్ల కు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, టి పిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఎస్సి సెల్ చైర్మన్ సాయి బాబా, రాములు యాదవ్ పాల్గొని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధర్మారెడ్డి పల్లిలో గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేత



**గజ్వేల్ సెప్టెంబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీకి కట్టుబడి ఉ ందని తాజా మాజీ సర్పంచ్ సుఖేందర్ రెడ్డి అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేసిన తాజా మాజీ సర్పంచ్ సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ లు దశలవారీగా అమలు చేస్తుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన, ప్రజలు మెచ్చిన పాలన కొనసాగిస్తుందని, ఎన్నికల్లో నిరుపేదలకు 500 కి గ్యాస్ సిలిండర్లు ఇస్తాఅని ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో వచ్చిన లబ్ధిదారులకు వాటికి సంబంధించిన సబ్సిడీ గ్యాస్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పరమేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు,జగన్ రెడ్డి, దివాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి సత్తయ్య, శ్రీనివాస్, కిష్టయ్య ,నాగయ్య, రాజయ్య, నర్సింలు, యల్లయ్య, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**వేములవాడ, సెప్టెంబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో మరణించిన ,మోతుకుపల్లి దేవయ్య ,వారాల నారాయణ, కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఆనంద రావు,కోయినేని బాలయ్య,శ్రీకాంత్ గౌడ్,ఆంజనేయులు, మహేష్, విజయ్ యాదవ్, పొన్నం శ్రీధర్,నవీన్, అక్షయ్,రవి తదితరులు ఉన్నారు.

## తహసిల్దార్ తో రైతుల వాగ్వాదం...

**-రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇవ్వడంతో నద్దుమణిగిన గొడవ**



**శంకరపట్నం,సెప్టెంబర్ 19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** తన భూమిని కోడళ్ళు మనవళు ,,మనవరాలకు గిఫ్ట్ డిడి చేసిన డాక్యుమెంట్లు ఇవ్వాలని శంకరపట్నం తహసిల్దార్ భాస్కర్ తో కరీంపేట రైతులు గురువారం వాగ్వాదానికి దిగిన సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్ళితే కరీంనగర్ జిల్లా మనకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన మేడిశెట్టి బక్కవ్వ వ్యవసాయ భూమిని ఆమె కోడలు మేడిశెట్టి రాజమ్మ,మేడిశెట్టి స్వరూప,మనుమడు మేడిశెట్టి రాకేష్,మనమరాలు స్వప్న రజిత,స్రవంతి,వనమాల పేరిట ఇటీవల ప్రైవేట్ వ్యక్తి వద్ద స్లాట్ బుక్ చేసుకున్నారు.ఇటీవల ఈ భూమిని శంకరపట్నం తహసిల్దార్ కార్యాలయంలో వీరి పేరు మీద బక్కవ్వ పేరు నుండి గిఫ్ట్ డిడి రిజిస్ట్రేషన్ తహసిల్దార్ భాస్కర్ చేశారు. అదే రోజు సాయంత్రం డాక్యుమెంట్లు ఇవ్వకుండా సాంకేతిక కారణాలు ఉన్నాయని తిప్పించుకుంటున్నారు. దీంతో రెండు రోజులుగా డాక్యుమెంట్లు ఇయ్యాలని తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ఉండాల్సిన డాక్యుమెంట్లు ప్రైవేట్ వ్యక్తి వద్ద ధరణి ఆపరేటర్ మామూళ్ల కోసం దాచి పెట్టాడని తహసిల్దార్ సదరు రైతులు గురువారం మొరపెట్టుకున్నారు.మీ మామూళ్ల కోసమే డాక్యుమెంట్లు ఇవ్వడం లేదంటూ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఆరోపించారు.దీంతో ధరణి ఆపరేటర్ కిరణ్ ప్రైవేటు వ్యక్తిని పిలిపించి తహసిల్దార్ డాక్యుమెంట్లను ఇప్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఇటీవల జరిగిన ఘటన మర్చిపోకముందే మళ్లీ చోటు చేసుకోవడం కొసమెరుపు.

## గజ్వేల్ లో సినిమా షూటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



**గజ్వేల్ సెప్టెంబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** శ్రీ జగన్మాతా రేణుక క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ రాజా మార్కండేయ సినిమా రీ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీ జగన్మాత రేణుకా క్రియేషన్స్ బ్యానర్ పై బన్నీ అశ్వంత్ దర్శకత్వంలో సామ శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్ , గౌరిశెట్టి శ్రీనివాస్ నిర్మాతలుగా ప్రొడక్షన్ నెంబర్ వన్ రాజా మార్కండేయ సినిమా రీ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాజీ డిఎస్పి కాల్వ శ్రీధర్ రావు, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్, గంగిశెట్టి బిక్షపతి లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ దర్శకుడు, యువ నిర్మాతల సారధ్యంలో తీస్తున్నటువంటి రాజా మార్కండేయ సినిమా సూపర్ హిట్ కావాలని ఈ సినిమాలో అందరూ నూతన నటీ నటులకు అవకాశం కల్పించిన యూనిట్ సభ్యులకు అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సినీ నటులు తేజస్, నగేష్, శ్రీనివాస్ నాయుడు , ప్రత్యూష, దేవిక, సింగర్ నవీన్, ప్రశాంతి, మహేష్, రాధ, జోష్ణ ,రమ్య, సాయి, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాటం మహత్తర చరిత్ర



**-సిపిఎం జిల్లా నాయకులు కున్సోత్ ధర్మ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 19 (మన వార్తా ప్రతినిధి )** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మహత్తర చరిత్రని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్సోత్ ధర్మ అన్నారు గురువారం రాఘవపురం మాల బంజర గ్రామాలలో 76వ వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తుందని తెలిపారు నిజం రాజుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడి పేదలకు భూములు పంచి పెట్టారని చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య వంటి నాయకులు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు ఈ పోరాటంలో 4000 మంది తమ ప్రాణాలను కోల్పోయారని ఇటువంటి చరిత్రను వక్రీకరిస్తే సహించబోమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ గండ మల్ల భాస్కర్ మద్దిబోయిన గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కమిషనర్ లతో ఏఐటీయూసీ చర్చలు సఫలం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 19( మన వార్తా ప్రతినిధి)** మంత్రి హామీతో టీవివీపీ ఆసుపత్రుల్లో సమ్మె వాయిదా ఏఐటీయూసీ పోరాట ఫలితం.మంత్రి సంబంధిత ఫైనాన్స్ అధికారుల తో మాట్లాడి నేడు బడ్జెట్ ను రిలీజ్ చేయించడం జరిగిందని, అందుకు రేపటి నుంచి తలపెట్టిన సమ్మెను వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ యూసుఫ్, ఎం నరసింహ నేడు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ నాయకులు మంత్రి గారితో మాట్లాడుతూ కార్మికులకు ఏడు నెలలుగా జీతాలు లేక పోవడం తో అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటూ అధిక వడ్డీలకు అప్పులు చేసి బతుకుతున్నారని, రాష్ట్రంలో ఒకవైపు సీజనల్ వ్యాధులు వస్తున్న సందర్భంలో పేషెంట్ల వత్తిడి అధికంగా ఉ న్నదని, ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులకు జీతాలు ఇవ్వక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏఐటీయూసీ నాయకులుమంత్రికి వివరించడం జరిగిందిమంత్రి దామోదర రాజ నర్సింహ వెంటనే ఫైనాన్సు అధికారుల తో మాట్లాడడం జరిగిందని, తద్వారా టీవివీపీ ఆసుపత్రుల కు వెంటనే బడ్జెట్ రిలీజ్ చేయడం జరిగిందని.కార్మికుల పరిస్థితుల్ని అర్థం చేసుకొని ప్రతి నెల సక్రమంగా ఒకటవ తేదీన జీతాలు అందే విధంగా కృషి చేయాలని యూనియన్ నాయకులు వారికివివరించారుచర్చల కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం లక్ష్మీబాయి, ఉప ప్రధాన కార్యదర్శి ఎండిహసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనంలో అవినీతి వృక్షంనేలమట్టం చేసిన ఏసీబీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 19( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏసీబీ ట్రాప్ లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా శాఖ ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ జిల్లా కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో లక్షా 14వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ రైతులకు సరఫరా చేసిన డ్రిప్ ఇరిగేషన్ ఫైల్ సర్టిఫై చేసేందుకు ఓకంపెనీని లంచం డిమాండ్ చేసిన సూర్యనారాయణ ఏసీబీ అధికారులను ఆశ్రయించిన డ్రిప్ ఇరిగేషన్ సప్లై కంపెనీ తన బృందంతో కలిసి రైడ్ చేసిన ఏసీబీ ఖమ్మం డీఎస్పీ వై. రమేష్ గతంలో మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారిగా పనిచేసిన సమయంలోనూ సూర్యనారాయణ భారీ మొత్తంలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలుఉద్యానవన శాఖ అధికారి నుంచి లంచం నగదు లక్షా 14వేలు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసిన ఏసీబీ డీఎస్పీ వై. రమేష్అవినీతి అధికారుల సమాచారం అందిస్తే ఫిర్యాధుదారుల వివరాలు గోప్యంగా ఉంచి లంచగొండి అధికారులఆటకట్టిస్తామంటున్న ఏసీబీ.

## ఓటర్ జాబితా తయారు కానీ రెండు గ్రామాలు ..



**శంకరపట్నం,సెప్టెంబర్ 19 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్,మరియు అంబేద్కర్ నగర్ గ్రామాలలో ఓటర్ జాబితా నిలిచిపోయిందని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు.మొలంగూర్ గ్రామపంచాయతీ నుంచి నల్లవెంకయ్య పల్లి గుడాటిపల్లి గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారు.దీంతో మొలంగూర్ గ్రామపంచాయతీలో 10 వార్డులు ఉండాల్సి ఉండగా 12 వార్డ్ ల జాబితాతో తయారయింది.గద్దపాక. గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ నగర్ ను కొత్త గ్రామపంచాయతీగా తయారు చేశారు.6వార్డులు ఉండాల్సింది 4వార్డులతోనే ఓటరు జాబితా తయారు కావడంతో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈ రెండు గ్రామాలలో ఓటరు జాబితా ముసాయిదా నిలిచిపోయినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.శంకరపట్నం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం రాజకీయ పార్టీ నాయకులు బూత్ లెవెల్ అధికారులతో ఓటర్ జాబితా పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఓటర్ లిస్టు పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 వరకు గ్రామపంచాయతీలో కార్యదర్శులను బిఎల్ఓ లను సంప్రదించాలని కోరారు. ఈనెల 28న ఫైనల్ జాబితా విడుదల చేస్తామని పేర్కొన్నారు. బిఎల్వోలు రాజకీయ పార్టీల నాయకులకు అధికారులు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఎంపీవో ప్రభాకర్ , సూపరింటెంట్ రాఘవేంద్ర రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ నరోత్తం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఆరిఫ్, దర్మాసమాజ్ పార్టీ అధ్యక్షుడు యుమునూరి ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షారుక్, భూమా ప్రవీణ్, బిఎల్వో లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల్లారా ఖబడ్దార్....



**-నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తగిన గుణపాఠం చెబుతాం**

**-గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్**

**గజ్వేల్ సెప్టెంబర్19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** దేశంలో నెలకొన్న దుస్థితిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీస్తుండడంతో బిజెపి జీర్ణించుకోలేకపోతోందని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ విమర్శించారు. గురువారం గజ్వేల్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ స్వాతంత్రంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి కేవలం అధికారకాంక్షతో ప్రజలను రెచ్చగొడుతూ పబ్బ%శీ% గడుపుకుంటుందని తెలిపారు. అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తో బిజెపికి ఎలాంటి సంబంధమే లేదని, కేవలం అధికారం కోసం ఆయన పేరును వాడుకుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశాన్ని అప్పుల పాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ సిబిఐ ఈడి వంటి వాటిని సొంత ప్రయోజనాలకు వినియోగించుకున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ప్రజలను విభజించి పాలిస్తున్న బిజెపి పూర్తిస్థాయిలో మెజార్టీ రానప్పటికీ ఆ పార్టీ మిత్రపక్షాలను భయపెడుతూ మద్దతు కూడగట్టుకుంటుందని తెలిపారు. రాహుల్ గాంధీ పట్ల అనుచితంగా మాట్లాడిన బిజెపి నేత తర్వీందర్ సింగ్, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంలో తప్పు లేదని అన్నారు. రాహుల్ గాంధీ హత్యకు కుట్ర పన్నుతున్న బిజెపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని, అయితే గజ్వేల్ లో చోటామోటా నాయకులు గా చెప్పుకుంటున్న బిజెపి నేతలు తమ స్థాయి మరిచి మాట్లాడుతున్నారు మీ స్థాయి ఏంటో కాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తేట తేలం అవుతుంది మరోసారి కాంగ్రెస్ నాయకులపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించారని హెచ్చరిస్తున్నాం పట్ల చేసిన వ్యాఖ్యలను విరమించుకొని పక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# సీఎంఆర్ గడువులోగా ఇవ్వాలి అదనపు కలెక్టర్



**వేములవాడ, సెప్టెంబర్ 19, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సీఎంఆర్ గడువులోగా ఇవ్వాలని రైస్ మిల్లుల యజమానులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. వేములవాడలోని పలు రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఆయా రైస్ మిల్లులకు ధాన్యం ఎంత కేటాయించారు? ఇప్పటి వరకు సీ ఎం ఆర్ ఎంత ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు తమకు ఇచ్చిన లక్ష్యాన్ని గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పెంచమని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డీటీ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ముదిరాజ్ సంఘం



**చందుర్తి సెప్టెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన ఐరవేణి సత్తవ్వ వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న చందుర్తి మండలం ముదిరాజ్ సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరియు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఐదు లీటర్ల నూనె కుటుంబ సభ్యులు ఐరవేణి రాజు, ఐరవేణి శివరాజు,హరీష్ కు అందజేశారు .ఈ కార్యక్రమం లో చందుర్తి మండల ముదిరాజ్ అధ్యక్షులు తుపాకుల రవి. ఉపాధ్యక్షుడు జంగిలి సురేష్. ప్రధాన కార్యదర్శి జీడి వెంకటేశం. మటకం దేవయ్య.పిట్టల రాజయ్య. తుపాకుల వెంకటి.కోరుట్ల లక్ష్మీరాజ్యం. చక్రాల మల్లయ్య. మామిడి లచ్చయ్య.సుతారి అరవింద్.రాజేందర్ కోలకాని. తిరుపతి.వంకాయల దేవయ్య. ఖాదరవేణి నర్సయ్య.రేగుల నారాయణ. పిట్టల అమర్. జంగా పెల్లి కనకయ్య పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

**–మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్.**



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీనిప్లాస్టిక్ రహిత సమాజంగానిర్మిందామని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు పరిసర ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ ఆధ్యర్యంలో ఇటీవల జరిగిన గణపతి విగ్రహాల నిమజ్జనం పరిసర ప్రాంతాలలో పరవేసిన ప్లాస్టిక్ మరియు ఇతరత్ర వస్తువులను కమీషనర్ అయాజ్ తో పాటు మున్సిపల్ సిబ్బంది నాయిని చెరువు లో ప్లాస్టిక్ చెత్త, ప్లాస్టిక్ కవర్లు, ఇతరత్ర చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ మాట్లాడుతూ నాయిని చెరువు బహిరంగ ప్రదేశాలలో మాల మూత్ర విసర్జన చేసినట్లయితే జరిమానాతోపాటు చట్టపరమైన చెర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు మట్టిలో కలిసిపోవని ఎప్పటికి బయటే ఉంటాయని అయన అన్నారు. కూరగాయలు, కిరాణ సరుకులు కొనేటప్పుడు బట్ట సంచులను వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులతో పాటు పట్టణ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకై అవగాహన సదస్సు...



**సైదాపూర్ సెప్టెంబర్ 19(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రోజు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహనకై 42 మంది వార్డు వారీగా ముసాయిదా ఓటర్ లిస్టు గ్రామ పంచాయతీలలో డిస్ ప్లే చేసినందున **mpdo** మరియు తహసీల్దార్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం బీజేపీ, **BRS**, కాంగ్రెస్, **BSP**, **DSP**పార్టీల మండల అధ్యక్షుల తో సమావేశం నిర్వహించి పంచాయతీ కార్యదర్శులు, **BLO** లతో సమన్వయం చేసుకొని ఓటర్ లిస్టుల్లో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు.

## చేతన కాలనీలో ఖాళీ స్థలం కబ్జా ..

**-టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..**



**మల్కాజ్గిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఆంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలోని చేతన జంక్షన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలవడం జరిగింది. చేతన కాలనీలోని రోడ్ నెం:1.3.4.5.6.7. లకు సంబంధించిన భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ నుండి మురుగునీరు రోడ్లపైకి చేరడంతో గుడ్లపైన నడవడానికి ఇబ్బందికరంగా ఉండని దీనివల్ల ఆరోగ్యపరమైన సమస్య లు వస్తున్నాయని. మరియు కాల్ మీ రూపంలోనూ సర్వే నంబర్ 15%ఆ%16 లోని కాలు స్థలం కబ్జాకు గురి అవుతుందని అన్నారు. కాలనీ ఎదురుగా ఉన్న ఢిల్లీ స్వీట్ షాప్ కు చెందిన వ్యర్థాలను రోడ్డుపై వేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వాటర్ వర్క్స్ డిజిఎం. సాంబయ్య తో ఫోన్లో మాట్లాడి వెంటనే డ్రైనేజ్ పనులను ప్రతిపాదనను సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే ఎమ్మార్వో రాములు. అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారి సాంబయ్యకు ఫోన్ చేసి భూకబ్జా వ్యవహారంలో ఎంపీలు చేయాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డితో మాట్లాడుతూ స్వీట్ షాప్ యజమాని పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి.పూర్ణ రావు.చారి.తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ కలిసిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్..



**మల్కాజ్గిరి , సెప్టెంబర్ 19, మన వార్త**
మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ జెడ్ సి అపూర్వ్ చౌహాన్ నీ కలిసి వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ రాజు జితేందర్ నాథ్ మాట్లాడుతూ. డివిజన్లోని కొన్ని కాలనీలకు సిసి రోడ్లు డ్రైనేజీ లైన్ లను మరియు తాగునీటి లైన్లను. జెడ్ సి అపూర్వ్ చౌహాన్ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని సానుకూలంగా హామీ ఇచ్చారు అని తెలిపారు.

## వేలం పాటలో లడ్డును దక్కించుకున్న బుల్లెట్ రమేష్ విశాలి దంపతులు



**మేడిపల్లి, సెప్టెంబర్ 19, మన వార్త**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల క్రాంతి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి శ్రీ శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోహా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రులు పూజలందుకున్న లడ్డును హొవేలంపాటలో దంపతులుబుల్లెట్ రమేష్ విశాలి దంపతులు వారి కుమారులు అక్షిత్ రాజ్, గురు శరన్ 2 లక్షల 20 వెయ్యిలకు దక్కించుకున్నారు. వేలం పాటలో దక్కించుకున్న లడ్డును ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ చేతుల మీదుగా దంపతులకు అందచేశారు అనంతరం వారిని కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ మేరకు దంపతులు మాట్లాడుతూ నవరాత్రులు ఎంతో ఘనంగా పూజించిన లడ్డును మాకు దక్కినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ,కాలనీవాసులు పాల్గొన్నారు.

# రన్నర్స్ గా దమ్మన్నపేట పాఠశాల విద్యార్థులు



**గంభీరావుపేట సెప్టెంబర్ 19 మన వార్త ప్రతినిధి**
విద్యార్థులకు అభినందనలుబలి మండల స్థాయిలో నిర్వహించబడిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల హెడ్ క్వార్టర్ లో జరిగిన వివిధ గేమ్స్ పోటీలలో ( కోకో వాలీబాల్ కబడ్డీ ) లలో దమ్మన్నపేట పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది అందులో అండర్ 17 కబడ్డీలో రన్నర్స్ నిలవడం గొప్ప విషయం అన్నారు వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోయినప్పటికీని విద్యార్థులు సెల్ఫ్ గా ఆటలో మెలుకువలు నేర్చుకొని మరి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకుగాను ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు

# ఓటరు జాబితాపై సమావేశం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**
గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితా ల పై జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయం లో గురువారం ఓటర్ జాబితాపై ఎం పి డి ఓ బీమేష్ అన్ని రాజకీయ పార్టీల తో మరియు బీ ఎల్ ఓ ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వార్డు వారీగా తయారు చేసిన ఓటర్ల జాబితా గురించి వివరించారు. ఈ సమావేశం లో ఎంపిడిఓ బీమేష్ ఎం పి ఓ వెంకటేశ్వర్లు,రాజకీయ పార్టీల నాయకులు, బీ ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## బిజెపి 100 రోజుల పరిపాలన భేష్ బిజెపి నాయకులు



**గజ్వేల్ సెప్టెంబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం 100 రోజుల పరిపాలన భేష్ అని బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువా రెడ్డి అన్నారు, గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకులు జశ్వంత్ రెడ్డి, వెంకటరమణ, మనోహర్ యాదవ్, బిజెపి నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసిన బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టి వంద రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకొని ప్రజారంజక పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రధాని మోడీ సారధ్యంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా విరాజిల్లుతుందని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి దేశంలో విప్లవత్మక మార్పులు తీసుకువచ్చి, అన్ని వర్గాల ప్రజల మేలు కోసం పనిచేస్తున్న మోడీ ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండాలని అన్నారు, ఇటీవల విదేశీ పర్యటనలో రాహుల్ గాంధీ భారతదేశ మీద విషం చల్లే విధంగా మాట్లాడిన మాటలు బాధాకరమని, భారతదేశం గురించి ప్రపంచ దేశాలు కొనియాడుతున్న తరుణంలో మన భారతదేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం భావ్యం కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి మీద బురద జల్లె ప్రయత్నం మానుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,రమణ, సందీప్, అరవింద్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# స్నేహ సేవా ఫౌండేషన్ నూతన కమిటీ నియామకం



**కమలాపూర్ సెప్టెంబర్ 19(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కానిపర్తి గ్రామ స్నేహ సేవా ఫౌండేషన్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి గౌరవ అధ్యక్షులు తొగరి హనుమయ్య మాజీ ఎంపీడీవో కోడిగూటి బాలరాజు జనగాని సాంబయ్య మాజీ ఉపాధ్యక్షుడు జనగాని కుమారస్వామి మాజీ ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కొత్తూరు ఇంద్రసేన మాజీ అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్ కన్నబోయిన సమ్మయ్య మాజీ సర్పంచ్ ధర్మముల వెంకట్ స్వామి మాజీ సర్పంచ్ కన్నెబోయిన విజయ ప్రసాద్ మాజీ సర్పంచ్ దర్మల లక్ష్మీ సదానందం మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్ మాజీసర్పంచ్ ఇస%శీ%పల్లి ఉపేందర్ మాజీ ఉపసర్పంచ్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి అధ్యక్షులుపాగాల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలుమాదిరెడ్డి సంధ్యారాణి, వర్కింగ్ అధ్యక్షుడు జనగాని సుమన్ గౌడ్ కోశాధికారి జనగాని రామ్మోహన్, సహాయకార్యదర్శి కన్నెబోయిన అశోక్, ప్రధాన సలహాదారులు ఓల్లాల శ్రీనివాస్, మాటూరి రమణ చారి సందెల మొగిలయ్య జనగాని వీరస్వామి, సంయుక్త కార్యదర్శి కోడిగూటి చేరాలు దొంతు నాగేశ్వరరావు జనగాని కుమారస్వామి దుకాణం బూజుగుండ్ల రమేష్, పర్లపెల్లి శ్రీశైలం, పెండం ఉమారాణి, వడ్లకొండ సంతోష్, జనగాని రమేష్, జనగాని ప్రభాకర్ దండేపల్లి సన్నపు దివ్య, సన్నపు పద్మ , ఇసంపల్లి శోభా, ప్రభాకర్ ,ఇసంపల్లి రమేష్, సాంస్కృతిక కార్యదర్శి మామిండ్ల పద్మావతి జనగాని ప్రశాంత్, స్పోర్ట్స్ కార్యదర్శులు దాసరి రమేష్, కన్నెబోయిన కిరణ్, ధర్మల ప్రతాప్, దర్మల శ్రీకాంత్, మీడియా కోఆర్డినేటర్ మండ రాజ్ కుమార్, సన్నపు నానాజీ , కత్తెర్ల క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శులు దెబ్బేట అశోక్, జనగాని శివకృష్ణ, జనగాని అశోక్ , ధర్మల మొగిలయ్య , సిరిపాక రాజమౌళి, దెబ్బేట స్వర్ణలత , సన్నపు అనిత, ధర్మల సప్న, బాడీ ఫ్రీజర్ కోఆర్డినేటర్ యాలాల ఎల్లస్వామిలు గ నూతన కమిటీ ఎన్నిక జరిగినది

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు...



**శంకరపట్నం,సెప్టెంబర్ 19 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నంలో గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. మసీద్ కమిటీ అధ్యక్షులు కాజా మొయినొద్దిన్ ఆధ్వర్యంలో సర్వ మత శ్రేయస్సు కోసం ముస్లిం సోదరులు జమా మసీద్ దర్గా నుండి కేశవపట్నం హై స్కూల్ అక్కడి నుండి కేశవపట్నం బస్టాండ్ వరకు డీజే చప్పులతో ఘనంగా ర్యాలీ తీశారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మత గురువులు,ముస్లిం యువకులు,పాల్గొన్నారు.

## సీతారామ చంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ గా శ్రీధర్



**శంకరపట్నం,సెప్టెంబర్ 19 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గా నాంపెల్లి శ్రీధర్ ని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం దేవస్థానం కమిటీ సభ్యులు భక్తుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోగా చైర్మన్ గా శ్రీధర్ ను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయండి..



**-శాంతి శ్రీనివాస్ రెడ్డి..**

**మల్కాజ్గిరి (మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని)** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి. జిఎం. అశోక్ కలిసి వివిధ కాలనీలలో బస్తీలలో పెండింగ్ లో ఉన్న మురుగు కాలువ మరియు నీటి లైన్లు గురించి చర్చించారు. వీలైనంత త్వరగా తనిఖీ చేసి అవసరమైన పనులు చేయవలసిందిగా జిఎం అశోక్. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థించారు.

## అభ్యంతరాలు ఉంటే పిర్యాదు చేయవచ్చు



**హసన్ పర్తి సెప్టెంబర్19(మానవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసిన ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే పిర్యాదు చేయవచ్చని హసన్ పర్తి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఎన్నికల సంఘం గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీల మండల కమిటీల నాయకులతో ఓటర్ జాబితాపై హసన్ పర్తి ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయంలో ఇప్పటికే ఓటర్ జాబితా ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. ఓటరు లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే పిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎంపీవో కర్ణాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేలపల్లి తిరుపతి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజినీ కుమార్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, సిపిఐ నాయకులు మోతే లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం గ్రామములో ఘనంగా జరిగిన పోషణ మాసం




**మహబూబ్నగర్ జిల్లా , సెప్టెంబర్ 19 .( మన వార్త ప్రతినిధి ).:** బుద్ధారం గ్రామములో ఐ. సి.డి.ఎస్ మరియు ఐ. సి.ఐ. సి ఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైతు వేదిక లో పోషణ మాసం కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమము లో ఐ. సి.డి.ఎస్ సూపర్వైజర్ ఎం. యాదమ్మ ముఖ్య అతిథి గా హాజరయ్యారు, ఏ. ఎన్. ఎమ్ సావిత్రి మరియు ఐ.సి.ఐ.సి.ఐ ఫౌండేషన్ ప్రతినిధి రవి కుమార్ ప్రత్యేక ఆహ్వానిథులుగా పాల్గొని పోషణ మాసంలో భాగంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు కిశోర బాలికలకు సరైన పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది అదేవిదంగా గ్రామ గర్భిణీలకు సీమంతాలు , అన్న ప్రసానాలు చేయడం జరిగింది, పోషక విలువలు గల కూరగాయలు, పండ్లు, గుడ్లు పిండి వంటకాలు చిరు ధాన్యాలు ప్రదర్శించడం జరిగింది . ఈ కార్యక్రములో అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఆశ హెల్త్ వర్కర్లు, కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు అధిక మొత్తంలో పాల్గొన్నారు

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



**మంచిర్యాల్ సెప్టెంబర్ 19 ( మన వార్త ప్రతి నిధి)** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి %దీస్రా%పార్టీ చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం మందమరి మున్సిపాలిటీ పరిధిలో ఊరు మందమర్రి వెళ్లే దారిలో ఊర చెరువు అక్రమాలకు గురై అక్రమ నిర్మాణాలు జరిగాయి వెంటనే చెరువు ఎఫ్ టి ఎల్ గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణ లను తొలగించి చెరువు భూమిని కాపాడాలని విన్నపిస్తూ లేని పక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బహుజన సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ ముల్కల్ల రాజేంద్రప్రసాద్పోర్లకుంట రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# లోపించిన స్వచ్ఛ దనం -పచ్చదనం



**•కలుషిత వాతావరణంతో ప్రభలుతున్న వ్యాధులు...**

**హసన్ పర్తి సెప్టెంబర్19(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో సచ్చదనం- పచ్చదనం లోపించింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఈ గ్రామంలో అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామానికి సమీపంలోని ఎస్ఆర్ యూనివర్సిటీకి చెందిన చెత్తాచెదారాన్ని, వసతి గృహంలోని వేస్టేజిని ఈ గ్రామంలో డంపింగ్ చేస్తుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన సమాచారంతో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే ఫాజిల్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గ్రామంలో వివిధ ప్రాంతాలలో డంపింగ్ చేసిన చెత్తాచెదారాన్ని పరిశీలించి నమోదు చేశారు. ఈ మేరకు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఆర్ఐ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి ఆనుకొని ఉన్న ఎస్ఆర్ యూనివర్సిటీలోని పలు హాస్టల్లోని మిగిలిపోయిన ఆహార పదార్థాలను, అలాగే వివిధ చెత్తాచెదారాన్ని గ్రామంలోని ఎస్సీ కాలనీ చెందిన ప్రభుత్వ భూముల్లో అలాగే ఎస్సారెస్పీ కాలువకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో పాటు గ్రామంలోని స్మశాన వాటికలోని డంపింగ్ యార్డులో ఈ చెత్తాచెదారని వేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రైవేట్ వెహికిల్ లో గ్రామానికి తీసుకొస్తూ డంపింగ్ చేస్తున్నట్లు తెలిసింది. రాత్రి వేళలో ఈ చెత్త చెదారాన్ని కాల పెట్టడంతో ఆ ప్రాంతమంతా పొగలు వాపించి దుర్గంధం నెలకొంటున్నది. విషపు గాలుల మూలంగా ప్రధాన రహదారిలో వాహనదారులు ఇబ్బంది పడుతూ వెహికల్ నడిపిస్తుండడంతో ప్రమాదాలు గురవుతున్నారు. విష వాయువులతో ప్రజలు తరుచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. ఎస్సార్ ఎస్పి ప్రధాన కాలువ వెంట ఈ చెత్తాచెదారం పేరుకుపోవడంతో భయంకరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఆ పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూముల్లో పనిచేయుటకు కూలీలు రాకపోవడంతో సేద్యం కుంటు పడుతున్నదని రైతులు వాపోతున్నారు. గ్రామ చుట్టుపక్కల వాతావరణం కలుషితం అవుతున్నప్పటికిని గ్రామ స్పెషల్ అధికారి, పంచాయతీ అధికారి సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు వాపోతున్నారు.

## నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సర్వే చేయండి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ వి. ప్రావీణ్య...**

**హన్మకొండ సెప్టెంబర్19(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** గ్రేటర్ వరంగల్ పరిధిలో నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 17వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి నాలాలు, చెరువులు,ప్రభుత్వ భూముల ఆక్రమణల అంశాన్ని తీసుకువెళ్లారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, రెవెన్యూ, మున్సిపల్, సాగునీటి పారుదల, కుడా, టౌన్ ప్లానింగ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల గురించిన వివరాలను అక్రమాలకు పాల్పడిన వాటి గురించి వెంటనే స్పందించలని అధికారులకి సూచించారు ఈ కార్యక్రమం ఉన్నత అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# బీ జె పి నాయకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..




**హుజూరాబాద్, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యల పై బీ జె పి నాయకులపై కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పి.సి. సి. అధ్యక్షులు మహేష్ కుమార్ , హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు గురువారం హుజూరాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెసు పార్టీకి నాయకులు,కార్యకర్తలు, మహిళా విభాగం, మైనార్టి నాయకులతో కలిసి బీ జె పి నాయకులపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కానీ మరియు కేంద్ర మంత్రి అమిత్ కానీ తెలంగాణ రాష్టనికి సంబంధించిన బి.జె.పి నాయకులు మరియు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ఇంకా తదితర నాయకులు కాంగ్రెసు పార్టీ అగ్రనాయకులు మరియు పార్లమెంటు ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ పై చేసిన నిరాధరణ ఆరోపణలు చేస్తున్న బి.జె.పి. ప్రజా ప్రతి నిధుల నాయకులపై కేసు నమోదు చేయండి.. రాహుల్ గాంధీ ని ఉద్దేశించి మీ నాన్నమ్మకు పట్టిన గతే మీకు పట్టుతుందని రాహుల్ గాంధీ ని అనుచిత వాక్యాలు చేస్తూ, అవమానిస్తు,దేశద్రోహిగా ముద్ర వేస్తున్నారు. కావున మా యొక్క కాంగ్రెస్ నాయకుల మనోభావాలు, భంగం కలుగుతున్నందున అలాగే రాహుల్ గాంధీ నాలుక కోస్తే రూ.11 లక్షల బహుమతి ప్రకటిస్తూ అసలు బి.జె.పి. నాయకులా, నరరూప రాక్షసులలా వ్యవరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.జె.పి. కేంద్ర మంత్రి రణ్వీర్ బిట్టు మరియు బి.జె.పి. యం.ఎల్.ఏ. తన్విందర్ సింగ్ శివసేనా ఏక్ నాథ్ సిండే వర్గం, యం.ఎల్.ఏ. సంజయ్ గైక్వాడ్ ఉత్తర్ ప్రదేశ్ యం.ఎల్.ఏ.లు వీరిపై చట్టపరంగా కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మేకల తిరుపతి,యేముల పుష్పలత, లంకదాసరి లావణ్య, యండి అఫ్సర్, మిడిదొడ్డి రాజు, కొలిపాక శంకర్, సాయిల్ల రాజు చల్లూరి రాహుల్ గంట కిరణ్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, సమ్మెట సంపత్, సదానందం, ఈరెల్లి సమ్మయ్య, సునిత, సొల్లు సునిత, తదితరులు పాల్గొన్నారు..

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు



**మహబూబ్నగర్ జిల్లా , సెప్టెంబర్ 19 (మన వార్త ప్రతినిధి,):** నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లోని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నివాసంలో మదనాపురం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు తెలిపారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తకు న్యాయం జరిగేలా చూడాలని నాయకులు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కోరగా, కష్ట పడిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనాపురం మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నాగన్న,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,కొన్నూర్ మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి,దంతనూర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాను తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై విద్యార్థులతో మానవహారం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై పాఠశాల విద్యార్థులతో శ్రమదానం చేసి, స్వచ్ఛతపై విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం మీరు మరియు మీ కుటుంబ సభ్యులతో, మీ ఇంటి పక్కల వారితో కలిసి ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా వుంటేనే అనారోగ్యాల గురికాకుండా వుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మిరెడ్డి కుటుంబాన్ని ఎంపీ ఈటల పరామర్శ



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఈటల మాట్లాడుతూ సమ్మిరెడ్డి అకాల మరణం తీరని లోటని అన్నారుఈ సందర్భంగా ఆయన వెంట ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, కొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కేసు నమోదు..

**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**
అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారని వివాహిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ వివరాల ప్రకారం బిజ్జిగిరిషరీఫ్ కు చెందిన ఎండి.సమీనా ( 24) 10 నేలల క్రిత%శీ% ఎండి .సమీర్ అన్ని లంచనాలతో వివాహం జరిగినది.నేల రోజులు సంతోషంగా వున్న తరువాత ఐదు లక్షల రూపాయాలు అదనపు కట్నం తీసుకురావాలని భర్త సమీర్, మమా గఫార్, అత్త కమర్ లు వేధిస్తూనరని సమీనా ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## సమ్మిరెడ్డి కుటుంబాన్ని గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,పిసిసి మాజీ అధికార ప్రతినిధి,కాంగ్రెస్ వాయిస్ పత్రిక చీఫ్ ఎడిటర్ తుమ్మేటి సమ్మిరెడ్డి కుటుంబాన్ని గురువారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి అయిన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తనకు తుమ్మేటి సమ్మిరెడ్డి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డి రాము, చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ తదితరులు ఉన్నారు.

## మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి



**వేములవాడ సెప్టెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం రాష్ట్రం లోని ప్రధాన దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అభివృద్ధి పనుల పురోగతి పై అటవీ, దేవాదాయ శాఖ మంత్రి, ఆయా శాఖల మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి గురువారం సచివాలయంలోని దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు వేగంగా, సులభంగా దర్శనం జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆలయానికి ప్రత్యేకంగా ఆర్కిటెక్టి నియమించి పక్కా ప్లాన్ ప్రకారం ఆలయ నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఆలయానికి ఇప్పటికే కేటాయించిన రూపాయలు 50 కోట్లతో శృంగేరి పీఠం వారి అనుమతి పూర్తి అయిన సందర్భంగా పనుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా ఆలయ పనులు పూర్తయిన తర్వాత బ్యాంకు లాకర్ లో ఉన్న బంగారంతో రాజన్న ఆలయాన్ని బంగారం తాపడంతో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. రాజన్న సన్నిధిలో కార్తీక మాసం సందర్భంలో ప్రతీ సోమవారం కోటీ దీపోత్సవం నిర్వహించెల చూడాలని పేర్కొన్నారు.చేనేత శాలువాలు బ్యాగులు వాడేలా చూడాలి రాష్ట్రంలో ప్రతి దేవాలయంలో సింథటిక్ శాలువాలు వాడకుండా చేనేత శాలువాలు, బ్యాగులు వాడేలా ఆదేశాలు ఇవ్వాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు వారి కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తసుకెళ్లారు.సమావేశంలో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, వేములవాడ దేవాలయ ఈవో వినోద్, ఆయా ఆలయాల ఈఓ లు స్థపతి ఎన్. వల్లి నాయగన్, ఎస్ఈ కె. దుర్గా ప్రసాద్, సహాయ స్థపతి పి. గణేషన్, కన్సర్వేష ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్, శరత్, ఈఈ రాజేష్, డి ఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి అండగా నిలిచిన రైతు స్వరాజ్య వేదిక సభ్యులు



**వీణవంక, సెప్టెంబర్19( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మ్యాక శ్రీనివాస్ తండ్రి రాజయ్య అనే కౌలు రైతు అప్పుల బాదతో తేది 22.12.2023 రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను కలుస్తున్న సందర్భంలో ఈ యొక్క కుటుంబ పరిస్థితులు చూసి వారికి జీవనోపాధికోసం రైతు స్వరాజ్య వేదిక రాష్ట్రం కో%-%ఆర్డినేటర్లు బి. కొండల్ రెడ్డి, ముక్క ఐలన్న సమన్వయంతో ఐ ఫర్ ఫార్మర్ సంస్థ నుండి 40 వేల ఆర్థిక సహాయంతో పాడి అవును కొని ఇవ్వడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికై తమ వంతు సాయం చేస్తామని తమను సంప్రదించాల్సిన వారు రాచపల్లి సమ్మయ్య,కన్నూరి సదానందం రైతు స్వరాజ్య వేదిక, కరీంనగర్ జిల్లా, కో-ఆర్డినేటర్ మొబైలు నెంబర్: 9908426453, 7993493833 లకు ఫోన్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్యలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...



**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్...**

**జమ్మికుంట, సెప్టెంబర్19( మన వార్త ప్రతినిధి)** పోతిరెడ్డిపేట గ్రామానికి సంభందించి సమస్యలు ఉన్నాయని తన దృష్టికి వచ్చాయని,సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో ఆయన వివిధ శుభకార్యాలకు,పరామర్శలకు వెళ్లారు.పోతిరెడ్డిపేట గ్రామానికి వెళ్లిన ప్రణవ్ అక్కడి గ్రామస్తులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.గ్రామములోని వివిధ కులసంఘాలకు చెందిన నాయకులు ప్రణవ్ ను కలిశారు.గ్రామంలోని సమస్యలను ప్రణవ్ కు వివరిస్తూ ప్రతీచోటుకి ఆయన్ని తీసుకెళ్ళారు.గ్రామం నుండి కనపర్తి వరకు తారు రోడ్డు నిర్మించాలని,ప్రమాదకరంగా ఉన్న బావికి ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు.గ్రామములో అతి పురాతనమైన శివాలయం పుననిర్మాణం చేస్తున్న సందర్భంగా ఆలయానికి సహాయం చేయవలసిందిగా వారు కోరారు,కోరిన వెంటనే తన వంతు సహాయం చేస్తానని చెప్పారు.ఎస్సీ కాలనీలో రోడ్డు సరిగా లేవని వానాకాలం సమయంలో ఇబ్బందులు పడుతున్నామని కాలనీకు సీసీ రోడ్ మంజూరు చేయాలని కోరారు.అనంతరం గ్రామములో టీడీపీ సీనియర్ నాయకుడు పుల్లా చారి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

